# ఆకస్మికధన లాభం

రచన:
శ్రీ పరిణం రామచంద్రమూర్తి

జోగారావ్ రవీంద్రా ఆటోమొబుల్స్‌లో పనిచేస్తున్నాడు. అసలు జోగారావ్ అనేకంటే వాడ్ని 'జోక్స్' రావ్ అంటే బాగుంటుందేమో. ఎందుచేతనంటే వాడెప్పుడూ జోక్స్ కట్ చేస్తుంటాడు. కొన్ని జోక్స్ నవ్వు రాకపోయినా ఏడుపు తెప్పిస్తాయి లెండి. మొత్తంమీద వాడు మాట్లాడే మాటల్లో ఎక్కువ జోక్స్ దొర్లుతుంటాయి.

అసలు వాడి పేరు వాళ్ల తాతగారిది. వాడికి బారసాల నాడు ఆ పేరు పెట్టేముందు చిన్న వాగ్యుద్ధం కూడా జరిగింది.

వాగ్యుద్ధమేమిటి చిన్న సైజు రణరంగంగానే మారింది వంటిల్లు. వాళ్ళమ్మ విసిరే గ్లాసులు, గరిటెలతో.

వాడికా పేరు పెట్టడం వాళ్లమ్మకెంతమాత్రం ఇష్టం లేదు. ఫేషన్‌గాను, నాజూగ్గా రమేష్ అనో, కుమార్ అనో పెడదామంది భర్తతో.

"అదేమిటి కాంతం వాళ్ళ తాత పేరు పెట్టకపోతే మా అమ్మ ఊరుకొంటుందా"—అన్నాడు వాళ్ళనాన్న.

వాళ్ళ నాన్నకి తల్లంటే ఎంతో భక్తి, ప్రేమ. ఏ చిన్న విషయంలోనూ ఆవిడ మాట జవదాటడు. వాళ్ళ ఆవిడ ఏది చెపితే అంత. చెప్పాలంటే వాళ్ళమ్మ గీచిన గీటు దాటడు, అంతటి మాతృభక్తి పరాయణుడు.

పాపం తండ్రి చనిపోవటంతో 'నాన్నగారెలాగూ పోయారు. అమ్మ మనస్సేవిధంగానూ కష్టపెట్టకూడదని' నిశ్చయించుకున్నాడు.

'బాబుకి చచ్చి స్వర్గంలో ఉన్న వాళ్ళ తాత పేరు పెడదాంరా, ఆయనలా బ్రతికి వృద్ధిలోకివస్తే అంతే చాలు. ఆయన బ్రతికుండి మనవడిని చూసుకొనే యోగ్యత నోచుకోలేకపోయారు. ఆయన పేరు పెడితే స్వర్గములో యున్న ఆయన ఆత్మ సంతోషిస్తుంది.' అంది వాళ్ళ బామ్మ.

'ప్రతీ విషయంలోనూ ఆవిడ చెప్పినట్టే వినాలా, ఏమిటి? నా కొడుక్కి నా ఇష్టంవచ్చిన పేరు పెడతాను. మధ్యన ఆవిడ ఇష్టం ఏమిటి"— అంటూ చిన్న రాగం తీసింది కాంతం ఆ రాత్రి గదిలో అడుగుపెడుతూనే.

'పోనీలే కాంతం పెద్దఆవిడ ఏదోకోరింది, అలాగే చేస్తే పోలే. అయినా పేరులోఏముంది. మనిషిగుణంలో ఉంది గొప్పతనం కాని, ఒకడు ధర్మారావు అని పేరు పెట్టుకొని అడ్డమయిన పాపం పనులు చేస్తుండవచ్చు. ఇంకొకడు హరిశ్చంద్ర అని పేరు పెట్టుకొని ఎప్పుడూ అబద్ధాలాడుతుండవచ్చు. పేరు గురించి ఇంత రాద్ధాంతం ఎందుకు అయినా ఇంత చిన్న విషయంలో ఆవిడ మాట కాదని ఆవిడమనస్సు కష్టపెట్టడ మెందుకు'అనునయించబోయాడు వాళ్ళ నాన్న.

దానితో ఆవిడ చురీరెచ్చిపోయింది. 'మీకు రాద్ధాంతలాగే కనిపిస్తుంది. ఎంతసేపూ అమ్మ! ఆవిడ మనసు కష్టపడుతుందనేకాని, కట్టుకున్న పెళ్ళాం వుంది, దానికి మనసుంటుంది, అదికూడా కష్టపెట్టుకుంటుందనెఆలోచనే లేదు'—సాగదీసింది కాంతం.

'పోనీలే కాంతం ఈసారి ఆవిడ ఇష్టమే కానీ వచ్చేసారి మనకి పుట్టే పిల్లాడికి నీ ఇష్టమొచ్చిన పేరే పెడదాం' అంటూ భరోసా ఇచ్చాడు.

'ఆఁ ఇప్పుడు నామాట విన్నారు కనక నా? అప్పుడు నా ఇష్టం వచ్చిన పేరు పెట్టడానికి. అయినా మీరు ఎప్పుడయినా నా మాటకు విలువిస్తేగా'—అంటూ గునిగింది.

మొత్తంమీద ఆవిడ నోదార్చేసరికి తాతలు దిగొచ్చారు. ఆఖరికి వాళ్ళ నాన్నమ్మే తన మాట నెగ్గించుకొంది. ఆవిడ భర్త పేరే 'జోగారావ్'—అని పెట్టేరు. ఇది వాడి పేరును గూర్చిన గాథ.

వాడికి చిన్నప్పటినుంచి రిపేర్సు చేయటం అదీ ఇంట్రెస్టు. 'నేను పెద్ద మెకానిక్ నవుతా' ననేవాడు.

వాడు పదేళ్ళప్పుడోసారి వాళ్ళనాన్న సైకిల్ రిపేరు చేశాడు. ఫలితంగా బ్రేకు పడక వాళ్ళ నాన్న ఒక పెద్ద యాక్సిడెంటు తప్పి చిన్న దెబ్బలతో బయటపడ్డాడు. ఇంటికి రాగానే వాడి వీపు రామకీర్తన పాడింది వాళ్ళ నాన్న చేతిలో.

హైస్కూల్లో చదువుతూండగా ఒకసారి వాళ్ల అలారం టైమ్‌పీస్ ఆగిపోయింది. దాన్ని విప్పిదీసి ఏపార్ట్

---

ఒకటి అర మాట్లాడటంతప్ప, పెద్ద చెప్పుకోతగ్గ చనువు సన్నిహితం ఏర్పడలేదు, ఆఖరున అతను వెళ్ళిపోతూ ఉన్న రోజున అతన్ని అన్నయ్య తనతోపాటువచ్చి తన యింట్లో రెండురోజులు గడుపమని అడిగేడు. బామ్మ కూడా మరీమరీ చెప్పడంచేత వాస్టలునుండి ముందుగానే వచ్చేశాడు. వదినలు పుట్టింటికి వెళ్ళడంచేత అన్నయ్యలు ఆఫీసుకి వెళ్ళడంచేత అన్నీ శారదే చూసుకోవలసి వచ్చింది. శారదావాళ్ళదికూడా అతి సామాన్యమైన కుటుంబం కావడంచేత అతిథులకు వేరే గదులు, పనిమనుష్యులని ఏర్పాటు చేసేందుకు అవకాశం లేదు. ఏదో ఉన్న దానిలోనే మర్యాదచేసి పంపాలి. (సశేషం)

కాపార్టు విడదీశాడు. ఫలితంగా స్ప్రింగ్ తెగింది. కాని ఊడదీయడం తీశాడు కాని తిరిగి బిగించటం వాడిచేత కాలేదు. అవి అన్ని పొట్లాం కట్టి డబ్బాలో పెట్టి దాచాడు. సాయంత్రం వాళ్ళ నాన్న ఆఫీసునుంచివచ్చి 'వాచ్ ఏదిరా' అని అడిగాడు. వీడు భయపడుతూ పొట్లంఅందించాడు. వాళ్ళ నాన్న విప్పి ఆ ముక్కలన్నీ చూసేసరికి ఒళ్ళు మండి నాలుగు బాదులు బాదేడు 'వెధవ నిన్నెవడురా ముట్టుకోమ్మన్నాడురా' అంటూ.

మెకానికల్ ఇంజనీరు కావాలని వాడి కోరిక. వాడి కోరిక తీరని కోరికగానే మిగిలిపోయింది. ఎంచేతనంటే వాడికి స్కూల్ ఫైనల్లో బార్డరుమార్కు లొచ్చాయి. దాంతో వాడికి మేథమేటిక్స్ గ్రూపు ఇవ్వలేదు కాలేజీలో వాళ్ళ నాన్న ఎంత ప్రయత్నించినా. 'పోనీ ఇంకో గ్రూప్ తీసుకొని చదవరా పి. యు. సి.' అన్నాడువాళ్ళ నాన్న.

'నే నింకే గ్రూపుతోటి చదువను' — అన్నాడు దృఢంగా.

'మరేంచేస్తావురా చదవకపోతే గాడిదలు తోల్తావా'

'గాడిదలు తోలాలనుకొని ఐ. టి. ఐ. లో ఆటోమొబైల్ మెకానిక్ ట్రెయినింగ్ కోర్సు చదువుతాను' అన్నాడు జోగారావ్.

'మెకానికల్ ఇంజనీరవడానికి ఆశ ఎలాగూ నేలేదు. కనీసం ఆటోమొబైల్ మెకానిజం నేర్చుకుంటే, తర్వాత ఒక పెద్ద గేరేజి ఓపెన్ చేసి దానిమీద బాగా డబ్బు సంపాదించ వచ్చనుకున్నాడు.

'సరే, ఇంక వీడి కిష్టంఉన్నదే చదివిస్తే మంచిదని' దాంట్లోనే చేర్పించాడు వాళ్ళ నాన్న.

వాడికి చిన్నప్పటినుంచి జ్యోతిషం అంటే తగని పిచ్చి. అది వాడి వయసు పెరుగుతున్న కొలది చిన్న విత్తు పెరిగి పెరిగి మహావృక్ష మయినట్లు పెరిగింది. ఎవరయినా జ్యోతిషం తెలుసంటే చాలు చేయిచూడమనే వాడు.

దార్లో పోతూన్నప్పుడు రోడ్డుమీద పెట్టుకూర్చొనే జ్యోతిష్కుల దగ్గర నిలబడి వింటూండేవాడు. ఒక్కొక్కప్పుడు డబ్బులున్నప్పుడు చెప్పించుకొనేవాడు కూడా' ఒరే నాకిలా జరుగుతుంది, అలా జరుగుతుంది, ఈ నెల్లో ప్రయాణ యోగముంది' అంటూ ఏవేవో చెప్పేవాడు ఫ్రెండ్సుతో.

ప్రతివారం వారపత్రిక రాగానే వాడు మొట్టమొదట చూచేది వారఫలాలు. అవేకాకుండా లైబ్రరీకి వెళ్ళి జ్యోతిష్యానికి సంబంధించిన పుస్తకాలన్నీ చదివేవాడు. కాని అవి వాడి బుర్ర కెక్కితేగా? ఒరే ఆ రాసులు, చక్రాలు, అవీ అంతా అయోమయంగా ఉందిరా అంటాడు.

వాడికి పెద్ద ధనవంతు డవ్వాలని ఆశ. కాని ఆశతీరేదెలా, చాలామంది చాలా రకాలుగా ఆశలు పెంచుకుంటూరు. కాని అవి తీరేది ఏ కొద్దిమందికో. వాడేదయినా పెద్ద బిల్డింగ్ చూసినప్పుడు ఒరే చూడరా నేను దీన్ని మించిన బిల్డింగ్ కడతాన్రా ఎప్పుడో ఒకసారి. అని అనేవాడు అది వట్టిమాట. అది వాడు చేయలేడని నాకు తెలుసు. కాని వాడికి నమ్మకం. వాడి జాతకంలో ధన యోగం ఉందిట. ఎప్పుడో ఒక్కసారి ధనవంతుడై పోతాట్ట.

'ఒరే ఎందుకంత బాధ కాని, ఎవరయినా డబ్బువున్న అమ్మాయిని పెళ్ళి చేసుకో. దాంతో నువ్వు పెద్ద ధనవంతు డైపోతావ్'—అన్నాను ఒకసారి.

'అవున్రా నువ్వు చెప్పేది బాగానే ఉంది. కాని నా కెవరిస్తార్రా పిల్లను'—అనేవాడు కొంచెం నిరాశతో.

ఒకసారి మెయిన్ రోడ్డుమీద ఎదురుపడ్డాడు నాకు. ఇద్దరూ కలసి కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నాం. దార్లో ఓ చెట్టుక్రింద చిలక జోస్యుడొకడు కూర్చున్నాడు. పెద్ద జుట్టును వెనక్కు ముడివేశాడు. కాషాయరంగు సిల్కు పంచ, మెడలో పూసల దండ, నుదుటిపై వెడల్పుగా మూడు విభూతి రేఖలు మధ్యన ఎర్రగా కుంకుమ బొట్టు, దబ్బ ముక్కు, నోట్లో కిళ్ళీ నముల్తున్నాడు మధ్య మధ్య తుపుక్కున ప్రక్కన ఉమ్ముతూ.

'ఒరే చిలకజోస్యం చెప్పించుకుందాం రా, రా'—అన్నాడు.

'చచ్చాం, వద్దురా బాబూ, నా కలాంటివి నమ్మకా లేవు, నువ్వు కావలిస్తే చెప్పించుకో' అన్నాను.

'ఒరే మనుష్యులయితే మన డబ్బుకోసం అంతా కల్లబొల్లి అబద్ధాలు చెప్పొచ్చు. కాని నోరులేని చిలుక అబద్ధం ఎలా చెబుతుంది, అది తప్పకుండా జరుగుతుంది'—అన్నాడు.

'నాకు నవ్వొచ్చింది వాడి దృఢనమ్మకానికి. పోనీలే ఎవడి పిచ్చి వాడి కానందం' అని ఊరుకున్నాను.

వాడి చేతిలో పావలా పెట్టాడు. వాడు 'పంజరం తలుపును పైకెత్తి 'ఊర్వశి' బయటికిరా, బాబుగారికి జోస్యం చెప్పు'—అన్నాడు.

ఆ చిలుక బయటికి వచ్చి అక్కడున్న కాళికాదేవి ఫోటో చుట్టూ మూడుసార్లు తిరిగింది. అక్కడున్న కవర్ల మధ్యను చిలక ముక్కుతో ఓ కవరు బయటకుతీసింది, తిరిగి పంజరంలోకి పోయింది.

వాడు కవరు విప్పి రెండు కాగితాలు తీశాడు. ఒకటి లక్ష్మీదేవి ఫోటో. 'చూశారా లక్ష్మీదేవి కటాక్షించిందండీ మిమ్మల్ని' అని ఇంకో కాగితం విప్పి చదవడం మొదలుపెట్టాడు.

'మీరు అనుకున్నవి నెరవేర్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఈ నెలలో మీకు ఆకస్మిక ధనలాభం' అంటూ ఆగి చూశారా లక్ష్మీదేవి కటాక్షించిందని నేను ముందే చెప్పలే; మీకు ఈ నెల్లో అనుకోకుండా డబ్బు వచ్చి పడుతుంది చూడండి మీ దశే మారిపోతుంది' అని తిరిగి చదవటం మొదలెట్టాడు, కాని వాడు పదరా పోదాం అంటూ లేచాడు నేనూ అనుసరించాను.

'ఒరే చూశావా నాకు ధనయోగం ఉందని నే చెప్పలే చూడు ఈ నెల్లో ధనవంతుణ్నయి పోతాం మనం'— అన్నాడు గర్వంగా.

'ఇద్దరూ నడుస్తున్నాం. రోడ్డుమీద లాటరీ ఏజన్సీవాడొకడు అరుస్తున్నాడు గొంతుచించుకొని 'కొనండి సార్ ఒక్క టిక్కెట్టుకొని లక్షాధికారిగా మారిపోండి'— అంటూ,

లాటరీ టిక్కెట్టు కొందాంరా, అవును ఆంధ్ర స్టేట్ లాటరీ ఎక్కువా, పంజాబ్ స్టేటా, లేకపోతే తమిళనాడా అంటూ అడిగాడు.

'ఒరే నాకేం తెలీదురా' అన్నాను.

వాడే లాటరీ సెంటర్ కెళ్ళి ఎంక్వయిరీ చేసి 'హర్యానా' స్టేట్ లాటరీ టిక్కెట్టు కొన్నాడు.

'ఒరేయ్ ఆ చిలక జోస్యగాడేదో చెప్పాడని, వాడి మాటలు నమ్మి అనవసరంగా కొన్నావురా టిక్కెట్టు, రూపాయి వేస్టు' అన్నాను.

ఒరేయ్ నువ్వు నిత్యశంకితుడిలా దొరికావురా నాకు ప్రతిది అనుమానిస్తావు. అయినా పోతేపోతుంది. ఒక్క రూపాయేకదా! నువ్వలా చూస్తుండు తప్పకుండా వస్తుంది నాకీ నెల్లో 'ఆకస్మిక ధనలాభం ఉందిరా'

ఇంక వీడితో వాదించి లాభంలేదని ఊరుకున్నాను.

♦ ♦ ♦ ♦

ఒకరోజు నడుస్తూండగా సడన్ గా నా ప్రక్కకు కారు రావటంతో ప్రక్కకి చూశాను. జోగారావ్ కనుపించాడు డ్రైవింగ్ సీట్లో.

'ఏరా ఈమధ్య నల్లపూసైపోయావే'—అన్నాను.

'లేదురా వర్కుషాపులో పనెక్కువగా ఉంది. అసలు తీరికలేకుండా ఉంది. ఇంటికొచ్చేసరికి లేటవుతోంది.'

'ఒరే ఆదివారం సాయంత్రం ఎక్కడికీ చెక్కేయకు ఇద్దరం సినిమాకు పోదాం.' అన్నాడు.

'అలాగేలే చూద్దాం. ఆదివారంనాడుకదా ఇంకా మూడురోజులు టైముంది' అన్నాను.

'తర్వాత కలుస్తాలే అర్జంటు పనుంది'— అంటూ డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళిపోయాడు.

వీడి పనే బాగుంది, దర్జాగా వాడి షాపు కొచ్చే కార్లన్నిటిలో తీవిగా ఊరేగుతున్నాడు, అనుకున్నాను మనస్సులో.

* * * *

జోగారావ్ కు లాటరీ వచ్చింది రెండు లక్షలు మిత్రులు బంధువులు ఒకరేమిటి తెలిసినవాళ్ళందరూ అభినందించడమే. ఒక పెద్ద గేరేజి ఒకటి ఓపెన్ చేశాడు. ఒక కారు కూడా కొన్నాడు. అతను ప్రొప్రయిటర్. అతని క్రింద ఇంచుమించు ఏభైమంది పనిచేస్తున్నారు. మెకానిక్స్, డ్రైవర్లు, క్లీనర్లు, క్లర్కులు, టైపిస్టులు మొదలగువారంతా. అతను కార్లో రాగానే ప్యూన్ హడావుడిగా పరుగెత్తుకొచ్చి తలుపుతీసి పట్టుకున్నాడు. మేనేజరు ఎదురుగా వచ్చి నమస్కారం చేశాడు. తీవిగా నడుస్తూ, తన ఎయిర్ కండిషన్డ్ రూమ్ లో ప్రవేశించాడు. సిగరెట్లు కాలుస్తూ, ఫైల్ అన్నీ తిరగేస్తున్నాడు. కాలింగ్ బెల్ నొక్కాడు. వెంటనే మేనేజర్ ప్రవేశించాడు. రూమ్ లోకి ఫైల్స్ పట్టుకొని.

వాట్ మేనేజర్, ఇది పదిరోజుల క్రిందట డిస్పాచ్ చేయవలసిందింకా ఇక్కడే ఉందేమిటి?

సారీ సార్—సవినయంగా అన్నాడు మేనేజర్.

'నో నో ఈసారి ఇటువంటి పొరపాట్లు రాకూడదు జాగ్రత్త. వర్కు ఎప్పుడు కావలసింది వెంటనే పూర్తి చేయవలసిందే' అంటూ గట్టిగా చివాట్లు పెట్టాడు మేనేజర్ కి.

మేనేజర్ తలవంచుకొని నిలబడ్డాడెదురుగా.

'ఏం ఇంకా నిలబడ్డారు'

ఆఁ ఆ ఫైల్ లో కాగితాలమీద సంతకాలు చేస్తే—

ఓ, ఐ సీ, అంటూ తీవిగా సంతకాలు పెట్టేశాడు.

మేనేజర్ వెళ్ళిపోయాడు. ఫోను గణగణ మ్రోగింది. జోగారావ్ ఫోనెత్తాడు.

'హలో. ఎస్. జోగారావ్ స్పీకింగ్. నే అర్జంటుగా కావాలా, ఆఁ ఇప్పుడే బయలుదేరి వస్తున్నా'— అనేసి ఫోన్ పెట్టేసి కోటు తొడుక్కొని బయలుదేరాడు.

రూమ్ బయటకు రాగానే అందరూ లేచి నిలబడ్డారు.

వారికి కూర్చోమని కీవిగా చేయూపుతూ బయటి కెళ్లి కార్ స్టార్ట్ చేశాడు. కారు స్పీడుగా పోతోంది.

* * * *

'ఒరేయ్ జోగారావ్ ఇవాళ డ్యూటీ లే దేంటిరా' లే లే ఎనిమిదిన్నరయ్యింది" వాళ్ళ నాన్న పిలుపుతో ఒక్కసారి లేచాడు. కల చెదిరిపోయింది. తను కార్లో లేడు. పక్కమీద పడుకునున్నాడు.

తనింతసేపు కన్నది కలా, చ. బంగారంలాంటి కల పాడుచేశాడు నాన్న లేపించేసి. ఈ కల నిజమైతే ఎంత బాగుండును అనుకున్నాడు.

'లేదు నాన్నా ఈ వేళ మాకు వీక్లీ హాలీడే'- అంటూ లేచాడు పక్కమీంచి బద్ధకంగా.

కాలకృత్యాదులు ముగించి, స్నానంచేసేసరికి పది అయింది. భోజనం ముగించి, గదిలో కుర్చీలో కూర్చున్నాడు.

ఎదురుగా కేలండరుమీద రెడ్ ఇంక్ అండర్ లైన్ చేసిన డేటు కన్పించింది. తను మార్కు చేసినదే. యీ రోజు లాటరీ ఫలితాలు తెలుస్తాయనుమాట. ఒక్కసారి ఆనందం కలిగింది జోగారావ్ కి. వెంటనే బట్టలేసుకొని బయలుదేరాడు పేపరుకోసం.

పేపర్లేం లేవండీ, ఇవాళ స్కూల్ ఫైనల్ పరీక్షల ఫలితాలు పడ్డాయి. అందుచేత కుర్రాళ్లు కొనేశారన్ని పేపర్లూ, ఏమి మిగల్లేదు' అన్నాడు పేపర్లువాడు.

నాలుగైదు కొట్లు చూశాడు, ఎక్కడా దొరకలేదు జోగారావ్ కి పేపరు.

ఒక్కసారి విసుగొచ్చింది. మనదేశంలో బియ్యానికి, కంచదారకి కరువొచ్చినట్లు పేపర్లక్కూడ కరువొచ్చినట్లుంది. ఏం మరో నాలుగెక్కువ తెప్పిస్తే నేంపోయింది అనుకున్నాడు.

ఇంటికెళ్లి నిస్సారంగా కుర్చీలో కూలబడ్డాడు.

'ఒరేయ్ మనపక్కవాళ్ళ అబ్బాయి భాస్కర్ లేడూ ఆ అబ్బాయి స్కూల్ ఫైనల్ ప్యాసయ్యాడటరా ఇప్పుడే రిజల్ట్సు తెలిసాయట పేపర్లో—అంది వాళ్ళమ్మ బియ్యం ఏరుతూ.

ఒక్కసారి జోగారావ్ కి హుషారొచ్చింది. పోయిన వస్తువు దొరికితే ఎంత సంతోషం కలుగుతుందో అంత సంతోషం కలిగింది.

'ఇంతలో తమ్ముడు మాధవ్ ఎనిమిదేళ్ళవాడు వచ్చాడు. అన్నయ్యా పదిపైస లియ్యరా 'బబుల్ గమ్' కొనుక్కుంటా'నంటూ.

'ఒరే మాధవా, మన పక్కవాళ్ళ యింటికెళ్ళి పేపరడిగి పట్రారా' అన్నాడు.

వాడు అన్నయ్యా అవసరం గమనించి 'ముందు పదిపైస లిస్తేనే' అంటూ గునిసాడు.

చేసేదిలేక పదిపైస లిచ్చి, ముందు పేపరు పట్రా, అంటూ తొందరపెట్టాడు.

'పసివ వీడిక్కూడా లంచం, పక్కవాళ్ళింటి కెళ్ళి పేపర్ తీసుకరావడానికి పదిపైసలు వీడికిలంచం. అందుకే కాబోలు మనదేశంలో లంచగొండితనం పెరిగిపోతోంది' అనుకున్నాడు,

మాధవ్ పేపరు తెచ్చి పడేసి తుర్రుమన్నా డక్కడ్నించి వీధిలోకి.

జోగారావ్ పేపరు విప్పి చూడ్డం మొదలెట్టాడు. ఒక్కొక్క పేజీ తిప్పుతున్నాడు. కాని కన్పించలేదు లాటరీ రిజల్ట్సు. ఆరో పేజి తిప్పాడు, ఒక్కసారిద్రిగ్భ్రమ చెందాడు. 'హర్యానా స్టేట్ లాటరీ ఫలితాలు' అని లావుపాటి అక్షరాల్లో వేశారు, గబగబా వెళ్ళి బీరువాలోంచి టిక్కెట్టు తీసుకొచ్చి నెంబరు వెదకటం మొదలెట్టాడు, ఒక్కొక్క నెంబరే కలుస్తూంది. ఒక్కొక్క నెంబరూ కలుస్తున్నకొద్దీ జోగారావ్ కి ఆతురత ఎక్కువవుతుంది, ఒక్కసారి ఆనందంతో తబ్బిబ్బు అవుతున్నాడు, ఆ వచ్చేనింది రెండులక్షలు, అనుకున్నాడు ఒక్కసారి ఆగిపోయాయి అతని కళ్లు ఆఖరి అంకె దగ్గర, ఆ అంకె కలవలేదు, అన్ని అంకెలు కలిసాయి.

హతాశుడయ్యాడు, ఒక్కనిముషం క్రిందట పొందిన అపరిమితానందమంతా బాగా వేడెక్కిన పెనంపైపడ్డ నీటి చుక్కలా మాయమయ్యింది, రెండులక్షలు అందినట్లే అంది చేజారిపోయాయి, వెంటనే ఆ లాటరీ టిక్కెట్టును నలిపి అవతల పారేశాడు. పేపరు మడతపెట్టి టేబిల్ పై గిరవాటేశాడు, కుర్చీలో కూర్చున్నాడు నిస్సారంగా.

'పోస్ట్ సార్' అంటూవచ్చి రిజిస్టర్ కవరందించాడు జోగారావ్ కి పోస్ట్ మేన్, సంతకంచేసి తీసుకున్నాడు, విప్పి చదవటం మొదలుపెట్టాడు.

డియర్ జోగారావ్,

క్రిందటి సంవత్సరం నీవు చేసిన సహాయం నిజంగా మరువరానిది, అక్కడ ఉద్యోగం దొరక్కాక విసిగెత్తి, నీ విచ్చిన వందరూపాయలు తీసికొని బొంబాయి వచ్చేశాను, ఇక్కడ మాదూరపు బంధువు వరుసకు బాబాయ్ అవుతారు ఆయన బాగానే ఆదరించారు, ఆయనవల్లనే ఒక కెమికల్స్ కంపెనీలో ఉద్యోగం దొరికింది, జీతం

# రాధా గోపాలం!

రచన:
శ్రీ ఆడారి వెంకటరమణ. (దీపశిఖ)

[ఇది కథకాదు, యథార్థ గాథ. ఇందులోని గోపాలం మరెవరోకాదు నా మిత్రుడు. పరిస్థితుల ప్రభావంచేత విధి చేతిలో చిక్కి వలలో చిక్కుకున్న చేపపిల్లలా తన్నుకొని, గింజుకొని ఆఖరి శ్వాస పీలుస్తూ, అన్నమాటలివి. "నా కథ నీ కో కథలా లేదూ? ప్రయత్నించి నా కథను రాసి ఏ పత్రికలోనో ప్రచురించరాదూ?"—అందుకే ఈ కథ రాస్తున్నాను. ఏ స్వర్గానున్నాడో నాకు తెలియదు. అతనికోసం, అతని మనశ్శాంతికోసం ఈ కథ. అందుకే ఈ కథ అతనికే అంకితం. —దీపశిఖ]

చీకటిని చీల్చుకుంటూ, పట్టాలపై వెలుగును చిమ్ముకుంటూ, రైలుక్రింద తలపెట్టి ఆత్మహత్య చేసుకొనే వారికి వస్తున్నానుండండంటూ, ఆ స్టేషన్లో దిగేవారుంటే, దిగిపొండంటూ కూసి ఆగింది రైలు. ఆ స్టేషన్లో దిగింది ముగ్గురే. అందులో ఇద్దరిది ఆ ఊరులాగే ఉంది. ఏదో మాట్లాడుకుంటూ నడచిపోయారు. మిగిలింది గోపాలం. రైలు కదిలిపోయింది. కదిలిపోతూ, కదిలిపోతూ 'నువ్వూ పోరా గోపాలం' అంటూ మరీ కూసి కనిగాపోయింది. గోపాలం విసుక్కున్నాడు. తనకు తోడు ఎవరూలేరు. తనది ఈవూరు కాదు. ప్రక్కనున్న పల్లె, రోడ్డయినాలేదు. పంటచేలు గట్లమ్మట నడవాలి. తలచుకొనేసరికి చిన్న భయంకూడా కలిగింది. నిట్టూరుస్తూ స్టేషన్లోని ట్యూబ్ లైట్ వెలుగులోనికి వచ్చాడు. టైమ్ కోసం వాచ్ వంక చూశాడు. అర్ధరాత్రి రెండున్నర.

గోపాలంకు పాతికేళ్ళుంటాయి. మనిషి పుష్టిగానే కనిపిస్తాడు. బి. ఇ. డి. పరీక్షలు వ్రాసి ఇంటికి వస్తున్నాడు. నిజానికి గోపాలం అనుకున్న టైముకి బయలుదేరితే ఇంత రాత్రయేదికాదు, మిత్రుడి ప్రోత్సాహంచేత చివరిసారిగా విడిపోవడంచేతనయితేనేమి మ్యేటనీచూసే వరకూ విడిచిపెట్టాడుకాదు. మ్యేటనీ చూసి బయలుదేరి వచ్చేసరికి ఈ టైము అయింది.

స్టేషన్లో ఇద్దరు ముగ్గురు తప్ప మనుషు లెవరూలేరు. వాళ్లుకూడా నిద్రాదేవి వడిలో హాయిగా పడుకొనియున్నారు. గోపాలంను ఆ స్టేషన్లో ఎవరూ టిక్కెట్ కూడా అడగలేదు. స్టేషన్ పైకి వచ్చాడు. ఎలక్ట్రిక్ వైర్ మీది గుడ్లగూబ గొంతు చించుకొంటోంది. ఎక్కడో దూరంగా కుక్కల అరుపులు. వేళాపాళాలేని ఈ రైళ్ళల్లే కోళ్ళఅరుపు. నడుస్తున్నాడు గోపాలం. రైల్వేస్టేషన్ ప్రక్క చిన్న కాఫీ హోటళ్ళలో పిండి రుబ్బుతున్నారు అప్పుడే. ఇవన్నిటిని దాటి తన ఊళ్ళే జంక్షన్లో నుంచున్నాడు కాసేపు, ఎవరయినా తోడువస్తారేమో నని. రిక్షావాళ్ళు తమ తమ రిక్షాలపై వెల్లకిలా పడుకొని ఆదమరచి నిద్రపోతున్నారు. రిక్షాలో పోదామంటే తను వెళ్ళే ఊర్లోకి రిక్షా వెళ్ళేపాటయినా రోడ్డులేదు. ఖర్మ అనుకుంటూ బయలుదేరాడు ఆ గట్లమ్మట. అట్టే చీకటి లేదు. చంద్రుడు పడమటి కొండపై ఎర్రగా వెలుగుతున్నాడు. దారి కనబడేపాటి వెలుగును ప్రసాదిస్తున్నాడు చంద్రుడు. మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాడు చంద్రుడికి.

కీచురాళ్ళ ధ్వని, కప్పలు వర్షం కోసమో, వర్షం పడిందనో 'బెక బెక' లాడుతున్నాయి. చల్లని గాలి, ప్రక్కనే చిన్న కాలువ తనతోపాటే వస్తోంది. చంద్రుని నీడ నీళ్ళలోపడి బంగారం ముద్దలా మెరిసిపోతున్నాడు, చల్లగాలికి, ఆ వెన్నెల వర్షంలో గోపాలం హృదయంలో చిన్న చలి ఒణుకు పుట్టింది. సరదాగా మిత్రులవలన అలవాటయిన సిగరెట్ పెట్టెకోసం ఇప్పుడు అవసరంఅయింది సిగరెట్ ముట్టించి, తృప్తిగా గుండెలనిండా పొగ పీ

---

మూడువందలు. ఇప్పుడు తక్కువయినా ముందు ముందు పైకి వచ్చే అవకాశం ఉంది, నీసహాయం జన్మలో మరువలేను, అందుకే వందరూపాయలు డ్రాఫ్ట్ పంపుతున్నాను తీసుకోవలెను, ఆలస్యం అయినందుకు క్షమించ గోరాను, మీ అమ్మా, నాన్నగారికి నా నమస్కారములు, వెంటనే జవాబు వ్రాయవలెను.

ఇట్లు
నీ ప్రియమిత్రుడు,
వేణుగోపాల్.

కవరులో చూశాడు, వందరూపాయలకు డ్రాఫ్టువుంది వెంటనే ఈ నెల్లో ఆకస్మిక ధనలాభం ఉంటుందని జ్యోతిష్కుని మాటలు గుర్తొచ్చాయి, చేతిలో వంద రూపాయిల డ్రాఫ్టు ఉంది, ఇదేనా 'ఆకస్మిక ధనలాభం' అనుకున్నాడు తెల్లబోయి రెండు లక్షలు పోయాయన్న నిరాశతో కూర్ ఫెలో జోగారావ్.